


ఆదివారం 16-11-2025 | పేజీలు: 16


# సిర్పూర్(టి)చీలపల్లి-లింబుగూడ గ్రామాల మధ్య ఆటో పల్టీ కొట్టి ఒకరి మృతి

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం ఏఎస్ఐ రాములు**

**సిర్పూర్ (టి) నవంబర్ 16, ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలం మండలం చీరపల్లి,లింబుగూడ గ్రామ మధ్య లో ఆటోపల్టీ కొట్టి ప్రమాద ఘటన చోటు చేసుకుంది సమాచారం అం దుకున్న పోలీసులు ఘటన స్థలా నికి చేరుకొని పరిశీలించగా ఏ.ఎస్ ఐ,రాములు తెలిపినవివరాలప్రకా రం టీఎస్ 20 టీ 7458 గల ఆటో సిర్పూర్(టి)నుండి లింబుగూడ వెళ్లే క్రమంలో చీలపల్లి,లింబు గూడ గ్రామాల మధ్య అదుపు తప్పి బోల్తా పడిందని ఆటోలో డ్రైవర్ మరియు సిదాం భీంరావు ప్రయాణిస్తున్నారని అన్నారు. చిలపల్లి,లింబుగూడ గ్రామల మధ్య అదుపుతప్పి ఆటో బోల్తా పడడంతో లింకుగూడ గ్రామానికి చెందిన సీడం భీమ్ రావు 55 అనే వ్యక్తి అక్కడిక్కడే మృతిచెందగా డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ రాములు తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి

- బోథ్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- సర్కిల్ పరిధిలో ఆర్థిక నేరాల అదుపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
- రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి
- పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలి
- మహారాష్ట్ర సరిహద్దులో అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలి
- గంజాయి, రవాణా, వ్యాపారం, పండించడం, సేవించడం పూర్తిగా నిర్మూలన చేయాలి




**బోథ్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**

వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ బోథ్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించడం జరిగింది. మొదటగా బోథ్ సీఐ డి గురు స్వామి పూల మొక్క అందజేసి జిల్లా ఎస్పీని ఆహ్వానించారు, తదుపరి సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించడం జరిగింది. పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించి పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. సర్కిల్ పరిధిలో ఉన్న రెండు పోలీస్ స్టేషన్లో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్నందున అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని తెలిపారు. రెండు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎటువంటి మాదకద్రవ్యాలకు ఆస్కారం లేకుండా గంజాయి లాంటి వాటిని పూర్తిగా నిర్మూలించే దిశగా కృషి చేయాలని, గంజాయి పండించిన, వ్యాపారం చేసిన, సేవించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని

# డీసీఎంఎస్ సెంటర్లో భారీ దోపిడీ..

- అక్రమాల గుట్టు ఆలస్యంగా వెలుగులోకి
- నిర్వాహకుడిని తొలగించి చేతులు దులుపుకున్న అధికారులు
- మరోమారు సెంటరు దక్కించుకునేందుకు హస్తం నేత విశ్వప్రయత్నం

6 లో

# రాత్రివేళల్లో మట్టి దందా

**చెన్నూరు నవంబర్ 15(ప్రజాజ్యోతి):** రాత్రివేళ అసైన్డ్ భూముల్లో అధికార పార్టీకి చెందిన ఓ బడా నేత భీమారం మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వ్యవహారం వెలుగు చూసింది. మంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తూ అధికారుల అండదండలతో తప్పుడు అనుమతి పత్రాలతో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ, భారీగా సొమ్ము చేసుకుంటున్నాడని స్థానికంగా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. అక్రమ మట్టి తవ్వకాల ఉదంతంపై పలువురు స్థానికులు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఫోను ద్వారా ప్రయత్నించినా వారు స్పందించడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తూ అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాయడం సబబు కాదని, ఇప్పటికైనా అధికారులు నిద్రావస్థను వీడి అధికార పార్టీ నేత అక్రమ మట్టి దందాకు అడ్డుకట్ట వేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# 23 న చలో ఉట్నూర్ ఆదివాసి గిరిజనుల బహిరంగ సభ

**ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలి**

**ఆదివాసి మహిళా సంఘం జి ల్లా అధ్యక్షురాలు గోడం రేణుక**

**ఛలో ఉట్నూర్ వాల్ పోస్టర్స్ వి డుదల**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15, (ప్రజా జ్యోతి):** రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట వి రుద్ధంగా ఎస్టీ జాబితాలో కొన సాగుతున్న లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల నవం బర్ 23 న ఉట్నూర్ లోనీ ఎం పీడిఓ గ్రౌండ్స్ లో ఆదివాసి సం ఘాల సమన్వయ కమిటీ ఆ ధ్వర్యంలో భారీ బహిరంగ సభ ను నిర్వహించడం జరిగుతుం దని, ఈ సభకు ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయా లని ఆదివాసి మహిళాసంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణు క విజ్ఞప్తి చేశారు. ఈ సభను వి జయ వంతం చేయాలని కోరు తూ శనివారం ఆదిలాబాద్ జి ల్లా కేంద్రంలోని కొమరం భీం కా లనీ ఆది వాసులతో ప్రత్యేక స మావేశం ఏర్పాటు చేశారు. స్థా నిక ఆదివాసి మహిళా నాయ కులతో కలిసి ఈ సందర్భంగా వాల్ పోస్టర్ లను విడుదల చే శారు. ఆదివాసి మహిళా సం ఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక , మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక ఇంది రల ఆధ్వర్యంలో ఈ వాల్ పో స్టర్స్ విడుదల చేశారు. ఈ సం దర్భంగా గోడం రేణుక మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 50, సంవత్సరాల నుండి ఆదివాసి తెగలకు తీవ్ర అన్యా యం జరుగుతూ వస్తున్నదని, ఆదివాసి తెగల ప్రజలకు అం దవలసిన విద్య, వైద్యం, ఉద్యో గం, ఉపాధి, అభివృద్ధి, సంక్షే మ పథకాలన్నీ అటెండర్ నుం డి ఐఏఎస్ వరకు, వార్డ్ మెం బర్ నుండి మంత్రి వరకు అన్ని కూడా లంబాడ సోదరులే అ నుభవిస్తూ నేడు ఆదివాసుల కు తీవ్ర అన్యాయానికి గురి చే స్తూ వస్తున్నారని అన్నారు. ఇ ప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు స్పందించి ఆదివాసీల కు న్యాయం చేయాలని డి మాండ్ చేశారు. తాము చేస్తు న్న ప్రజా పోరాటం, న్యాయ పో రాటం, రాజకీయ పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వా మిక వాదులు, మేధావులు, బుద్ధి జీవులు, ఉద్యోగ ఉపా ధ్యాయ సంఘాలు, సహాయ స హకారాలు అందించి ఉట్నూర్ లో ఈ నెల 23 న జరిగే ఆది వాసీల ధర్మ యుద్ధ భారీ బహి రంగ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో గోడం రేణుక ఆదివాసి మహి ళా సంఘం జిల్లా అధ్యక్షురాలు తో పాటు ఉయిక ఇందిర ఆది వాసి మహిళా సంఘం జిల్లా ప్ర ధాన కార్యదర్శి, కుమ్రశాంతా బాయి మండల అధ్యక్షురాలు మావల, వేద్మ మనకు బాయి, ప్రధాన కార్యదర్శి మావల ఆ డ భీంబాయి, తొడసం శోభ, కుముర ముకుంద రావు, గెడం పుల్చంద్, తోడసం రాము,



# రిమ్స్ అవుట్ సోర్సింగ్ ఉద్యో గుల గందరగోళానికి తెర

**ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృషి తో 54 మంది ఉద్యోగుల రె న్యువల్**

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలి పిన ఉద్యోగులు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి లో ఉద్యోగుల కొనసాగింపుగం దరగోళానికి తెరపడింది. గత 7 నెలలుగా తమను రె న్యువ ల్ చేయాలంటూ 54 మంది ఔ ట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రాదేయ పడుతున్నారు. గతంలో ఎమ్మె ల్యే పాయల్ శంకర్ కు సైతం తమ సమస్యలు విన్నవించా రు. అయితే ఎమ్మెల్యే పలు మార్లు రాష్ట్ర మంత్రితో పాటు డిఎంఈ కి ఉద్యోగుల సమస్య లు విన్నవించారు. దీంతో ఎట్ట కేలకు 54 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి కొనసాగిం చేలా తాజాగా ప్రభుత్వం జీవో ను విడుదల చేసింది. దీంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు హ ర్షం వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ ని కలిసి పూలబోకె అందించి కృ తజ్ఞతలు తెలియజేశారు.

# గిరిజన యోదుల పోరాటాల ను స్ఫూర్తి గా తీసుకొని ముం దుకు సాగాలి



**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15, (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది అసువులు బాసిన గిరి జన యోధుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశ య సాధన కోసం మన మంద రం ముందుకు సాగాలని ఆది లాబాద్ ఎంపీ గోడం నగేష్ అ న్నారు. కాంతివీర్ భగవాన్ బీ ర్సాముండా 150వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని ఆ పోరాట యోధుని విగ్రహాని కి ఎంపీ గోడం నగేష్, ఆదివా సీ సంఘాల నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళు ల ర్పించారు. ఈ సందర్భంగా ఎం పీ నగేష్ మాట్లాడుతూ ఆనా డు ఆదివాసీల హక్కుల కోసం బ్రిటిష్ పాలకులను ఎదురించి పోరాడిన గొప్ప యోధుడని గు ర్తు చేశారు. బీర్సా ముండా, కొ మరం భీం ఇలా అనేక మంది పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసీ ల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా రని అన్నారు. కోట్లాది నిధుల ను వెచ్చించి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం పాటు పడు తోం దన్నారు. బీర్సాముండా పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, ఆదివాసీ నాయ కులు సిడాం రామ్ కిషన్, తా నాజీ, జోగురవి, ఆదినాథ్, బీ మ్ సేన్ రెడ్డి, రాజు, రాకేష్, సం తోష్, శివ, తదితరులు పాల్గొ న్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి

కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. విపిఓ విధానం ద్వారా సమాచార సేకరణ మరింత సులభంగా మరియు ప్రజలకు పోలీసు వ్యవస్థ దగ్గరవుతుందని తెలిపారు. పాత నేరస్తులు రౌడీ షీటర్ ల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి కేసుల దర్యాప్తు పెండింగ్లో ఉండకుండా ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు పూర్తి చేసి కోర్టు నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. నేరస్థులకు శిక్షలు పడిన సందర్భంలో పోలీసులు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించినట్లు తెలుస్తుందని ప్రజలలో విశ్వాసం నమ్మకం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్సై లు సాయికుమార్, జి సంజయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మూడుగంటలకే ఉపాధ్యాయుడు ఇంటి కి తల్లిదండ్రులు ఆందోళన

**ఆసిఫాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలం లోని ఖమన గ్రామపంచాయతి పరిధిలో నీ పట్టగూడ ప్రభుత్వం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉపాధ్యాయుడు పాఠశాల సమయం ముగియకముందే మధ్యాహ్నం మూడుగంటలకే ఇంటికి వెళ్లిపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై పలువురు తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ, సంబంధిత అధికారుల ఫోన్ ద్వారా సంప్రదించగా వారు పొంతన లేని సమాధానం ఇచ్చారు ఏ విధమైన స్పందన రాలేదని తెలిసింది. గత మూడు రోజులుగా ఉపాధ్యాయుడు ముందుగానే పాఠశాల నుంచి వెళ్లిపోతున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. పిల్లల చదువుపై దుష్ప్రభావం పడుతుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నప్పటికీ, చరవాణి ద్వారా ఉన్నత అధికారులకు యం ఈ ఓ స్పదన కరువు ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# శ్రావణి కుటుంబానికి న్యాయం జరగాలి : ఐద్వా జిల్లా నేత నంది పద్మ

**22న 'ఛలో కలెక్టరేట్' ను జయప్రదం చేయాలని పిలుపు**




**ఆసిఫాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి:** గత నెల అక్టోబర్ 18న తలండి శ్రావణి కులదురహంకారంతో హత్యకు గురైన ఘటనపై కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కసాబ్‌వాడి ప్రాంతంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయక కార్యదర్శి నంది పద్మ మాట్లాడుతూ %-% "శ్రావణి హత్య కేసులో నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరపాలి. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 25 లక్షల ఎక్స్ గ్రేషియా, ఐదు ఎకరాల సాగుభూమి వెంటనే మంజూరు చేయాలి. ఇటువంటి కులదురహంకార హత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి" అని కోరారు. ఈనెల నవంబర్ 22న 'ఛలో కలెక్టరేట్' ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఆదివాసులు, మహిళలు, ఇతర వర్గాలపై జరుగుతున్న దాడులు, దురహంకార హత్యలను అరికట్టేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటీ సభ్యులు వాణి, షకీరా, రేఖ, కనకలక్ష్మి, పద్మ, మహేముద్, ఉష, రాణిబోస్, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కుల విద్యార్థులకు ఉన్నత విద్యలో ప్రోత్సాహం అందించాలి



**కాగజ్‌నగర్ రూరల్: నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా అన్ని విభాగాలు కలిసి మరింత ప్రోత్సాహం అందించాలని జాతీయ కమిషన్, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, లవ్ కుశ్ కుమార్ పేర్కొన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా వారు కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. సురేష్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సత్యజిత్ మండల్‌లతో కలిసి కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని వివిధ సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించారు. విద్యార్థుల సంక్షేమం, వసతి గృహ సదుపాయాలు, విద్యా ప్రమాణాలపై సమీక్షించిన సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఖషెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చి, ఉన్నత విద్య సాధించేందుకు ప్రోత్సహించాలని అధికారులు, బోధక వర్గాలకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. దళిత అణగారిన వర్గాల సంక్షేమానికే కమిషన్ ఏర్పాటైందని, ఎక్కడైనా అన్యాయం జరిగితే తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ షెడ్యూల్డ్ కులాల కమిషన్‌కు విశేష అధికారాలు కల్పించారని, ఈ అధికారాలు దళితుల రక్షణకు బలంగా నిలుస్తున్నాయని చెప్పారు.కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎల్.అల్ఫోన్సా కాన్వెంట్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్



**రామకృష్ణాపూర్, నవంబర్ 15( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక బి.ఎల్. అల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్ యందు శనివారం పాఠశాల హెడ్ సిస్టర్ బెస్సి, సిస్టర్ బెన్సీ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు స్వయంగా రూపొందించిన పలు విజ్ఞాన ప్రాజెక్టులను ప్రదర్శించారు.విద్యార్థులు ట్రిగోనమెట్రి పార్క్, చంద్రయాన్-3, నర్వస్ సిస్టమ్, రెస్పిరేటరీ సిస్టమ్, నేచురల్ ఫార్మింగ్, వాటర్ ప్యూరిఫికేషన్, డయాలసిస్, హార్ట్ వర్కింగ్ సిస్టమ్, హైడ్రాలిక్ రోబోటిక్ ఆర్మ్, ఎయిర్ వాటర్ పొల్యూషన్ తదితర ప్రాజెక్టులను ఆకర్షణీయంగా రూపొందించి, వాటి పనితీరును తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు వివరించారు.ఈ సందర్భంగా స్టాఫ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "సైన్స్ ఫెయిర్‌లు పిల్లల మనోవికాసానికి, సృజనాత్మకత పెంపుకు ఎంతో దోహదం చేస్తాయి. విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని" సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్

ఖానాపూర్ నవంబర్ 14( ప్రజా జ్యోతి ) ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లో గల తిమ్మాపూర్ మహాలక్ష్మి ఆలయ కమిటీ కార్యవర్గం శుక్రవారం జరిగింది గౌరవ అధ్యక్షులుగా కారింగుల గోపాల్ కిషన్ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా మంత్రారాజ్యం దేవేందర్ తాళ్లపల్లి రాజా గంగన్న గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ద్యావతి రాజేశ్వర్ కోశాధికారిగా కారంగుల రాములు ఉప కోశాధికారిగా పిస్పాటి వెంకటప్పయ్య సహకార దర్శిగా గోడ పురం సందీప్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తుమ్మనపల్లి లక్ష్మణ్ సంస్కృత కార్యదర్శిగా పచ్చిమట్ల సాగర్ గౌడ్ ముఖ్య సలహాదారులుగా గంజి నరసయ్య ఆకుల శ్రీనివాస్ బక్కశెట్టి కిషోర్ వెంకట మహేంద్ర కరప శ్రీనివాస్ సూర్యప్రకాష్ రెడ్డి కావలి సంతోష్ తుమ్మనపల్లి వెంకటరమణ అక్షంతల ప్రభాకర్ అమరవీణ శంకర్ గౌడ్ బుర్ర రాజారాం గౌడ్ జి ఎల్ వి ప్రసాద్ కారింగుల సుమన్ కాసరపు మల్లయ్య లతోపాటు కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాము దాసరి రాజన్న గుగ్గిల శంకర్ గౌడ్ బక్కశెట్టి శ్రీనివాస్ నల్ల జలంధర్ కంకట జనార్ధన్ నల్ల రాజేశ్వర్ అమంద రాజు సింగు ప్రవీణ్ తదితరులు ఎంపికైనరు

# జూబ్లీహిల్స్ గెలుపు పట్ల ఖానాపూర్ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ఖానాపూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి ):** రాజధాని హైదరాబాదులో ని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చౌక్లో టపకాయలు పేల్చి మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తోట సత్యం,మున్సిపల్ మాజి చైర్మన్ అంకం రాజేందర్,కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ నేత శ్యామ్ జంగిల్ శంకర్ మైనార్టీ మండల అధ్యక్షులు సలిం ఖాన్,పట్టం మైనార్టీ అధ్యక్షుడు షౌకత్ పాషా,పరిమి సురేష్ జన్నారపు శంకర్ తదితరులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు

# సాకేర గ్రామంలో అంగరంగ వైభవంగా ఆలయ వార్షికోత్సవం

**సోన్, నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** సోన్ మండలం సాకెర గ్రామంలో శుక్రవారం రోజున శ్రీ శ్రీ రమా సహిత సత్యనారాయణ శివ పంచాయతన వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ నాల్గవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి విశేష పూజలు, హోమాం, వాసవి మాత పారాయణం, పల్లకి సేవ నిర్వహించడం జరిగింది.



## దొంగ పట్టా చేశారు బాధితులకు న్యాయం చేయాలి : మాజీ ఎంపీటీసీ ప్రవీణ్

**ఆసిఫాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలం ఖమనా శివారులోని సర్వే నం.285లో ఉన్న భూమిని అక్రమంగా ఇతరుల పేర్లకు పట్టా జారీ చేసిన అప్పటి ఎమ్మార్వో మధుకర్‌తో పాటు, ఈ వ్యవహారంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ప్రస్తుత ఎమ్మార్వో కవితను కూడావారికీ పట్టా చేశారు వెంటనే సస్పెండ్ చేయాలని ఖమనా మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన ఆయన మాట్లాడుతూ %-% "బాధితుల భూమిని అక్రమంగా దొంగ పట్టా చేశారు. డీఎస్ పెండింగ్‌లో ఉండగానే పట్టాలు జారీ చేయడం చట్టవిరుద్ధం. అప్పటి ఎమ్మార్వో మధుకర్ చేసిన ఈ అవకతవకలపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ప్రస్తుత ఎమ్మార్వో కవితకు ఫిర్యాదు చేసినా రెండురోజుల్లో న్యాయం చేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదు. ఇద్దరు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఖమనా గ్రామ ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జోనల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఏఎంసిఏ క్రీడాకారుల ఎంపిక

**మంచిర్యాల/బెల్లంపల్లి ,15,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** బెల్లంపల్లి లోని మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీకి చెందిన క్రీడాకారులు జోనల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ బాధ్యులు అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్ తెలిపారు. అండర్ 19 విభాగంలో తోట పున్నం చంద్రు, దుర్గం రోహిత్, గూమాల వినీల్ మహబూబ్ నగర్ లో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే అండర్ 17 విభాగంలో కొలిపాక హర్షరామటెంకి ప్రియతమ్ ఎంపికయ్యారని వీరు ఆదిలాబాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జోనల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో సాన సాగ మోక్షిత్, చింత నిప్పుల భువన్, మాచల విహాన్ ఎంపిక ఎంపికైనరని ఆదిలాబాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జోనల్ పోటీలలో పాల్గొంటారని అన్నారు . ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కోచ్ గౌతమ్, ఎం ఎం సి ఏ సభ్యులు అభినందించారు.



## నిమోనియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కలిపించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ,15,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** నిమోనియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కలిపించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు .మంచిర్యాల జిల్లాలో నిమోనియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ చేతుల మీదుగా అవగాహన కార్యక్రమంలో కోసము పోస్టర్లను కరపత్రాలను విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, డాక్టర్ సుధాకర్ నాయక్ ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆర్ఎస్ పద్మ, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలలో వైద్యులు, వైద్య సిబ్బంది ద్వారా నిమోనియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన తల్లులకు కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని, ఐదు సంవత్సరములు లోపు పిల్లలున్న ప్రతి ఇంటిలో ఈ అవగాహన కార్యక్రమాలు తెలియజేయాలన్నారు . నిమోనియా అనేది బ్యాక్టీరియా వైరస్ ల వలన కలిగే ఊపిరితిత్తులకు వచ్చే ఇన్ఫెక్షన్ కావున జాగ్రత్త పడాలని ముఖ్యంగా ఈ చలికాలంలో పిల్లలు దగ్గు సర్ది జ్వరంతో బాధపడుతుంటారు కావున జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలకు జ్వరము శ్వాస తీసుకునడంలో సమస్యలు అలసిపోవడం ఆకలి లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు . ముఖ్యంగా తల్లులకు అవగాహన కలిగించాలని, నిమోకాకల్ టీకా ద్వారా పి సి వి చిన్నపిల్లలకు రాకుండా చేయవచ్చని కావున టీకాలు ఇప్పించాలి ఈ కార్యక్రమం జిల్లాలో మూడు నెలల పాటు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్జీవోలను అంగన్వాడి కార్యకర్తలను తల్లులను ఇంటి పెద్దలను అవగాహన కలిగించాలన్నారు . ఫాన్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వైద్యులకు అవగాహన కలిగించడం ఆరోగ్య సిబ్బందికి నిమోనియా పైన శిక్షణ ఇవ్వడం మాతా శిశు సంరక్షణ జిల్లా ప్రభుత్వాసుపత్రులు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో చిన్నపిల్లల వైద్యుల నిపుణుల సర్వీసులను సేవలను తీసుకొనడం గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం 100 శాతం టీకాలు ఇప్పించడం ప్రభావిత హైరిస్క్ పిల్లలను గుర్తించడం చికిత్సలు అందించడం చేయాలన్నారు .

## సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉంటారు చిన్నపిల్లల వైద్యుల నిపుణులచే పరీక్ష చేయించుకోవాలి



**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత**



**మంచిర్యాల ,15,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి జిల్లా ఆసుపత్రి సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉంటారని , కాబట్టి చిన్నపిల్లల వైద్యుల నిపుణులచే పరీక్ష చేయించుకోవాలని, వైద్యులు చెప్పిన జాగ్రత్తలను పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత కోరారు . మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శనివారం నుంచి వారం రోజులపాటు నవజాత శిశువుల సంరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆసుపత్రిలో డాక్టర్ వేద వ్యాస్ సూపరిండెంట్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ల ద్వారా తల్లులకు నవజాత శిశువులకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన, నిమోనియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కలిపించారు . ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, సంవత్సరంలోపు పిల్లలకు నిమోనియా లాంటి ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది పిల్లలకు డొక్కలు ఎగిరివేయడం శ్వాస తీసుకునడంలో సమస్యలు జలుబు దగ్గు మొదలైనవి ఎక్కువ రావడం వల్ల నిమోనియాకు దారి తీస్తుందన్నారు . బ్యాక్టీరియా వైరస్ వలన ఈ నిమోనియా వస్తుందని , కావున తల్లులు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకు నీరును త్రాగిస్తూ ఉండాలని బయటకు వెళ్ళినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లికి సర్ది, దగ్గు లాంటివి వచ్చినప్పుడు మాస్క్ ను ధరించాలన్నారు . ముఖ్యంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో ముఖ్యంగా టీకాల ద్వారా ఈ నిమోనియా రాకుండా జాగ్రత్తలు పడవచ్చునని, కావున పిల్లలందరికీ వందశాతం టీకాలు ఇప్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, నర్సింగ్ అధికారులు, పద్మ డిపిహెచ్, ఎన్ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభ విజయవంతం చేయాలాని పిలుపు

**జోడేఘాట్‌లో సిపిఐ బస్‌యాత్ర ప్రారంభం**



**ఆసిఫాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి:** సిపిఐ ఆవిర్భావానికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జోడేఘాట్ నుంచి ఖమ్మం వరకు బస్‌యాత్రను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ పాల్గొన్నారు. కుమురం భీమ్ జిల్లా నుంచి సిపిఐ సీనియర్ నాయకులు బద్రి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సాయి కుమార్, సహాయ కార్యదర్శి చిరంజీవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టుపల్లి సుధాకర్, నాయకులు అజయ్, మహేష్, రాకేష్, అలాగే ఆర్టీసీ కార్మికులు, సివిల్ సప్లై హమాలి కార్మికులు, మెడికల్ కాంట్రాక్ట్%-%ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల కోసం పోరాడేది ఎర్రజెండా పార్టీయే.




**సిపిఐ బస్సు జాతను తాండూర్ మండల నాయకులు కార్యకర్తలు శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.**

**తాండూర్ నవంబర్ 15 ప్రజాజ్యోతి:** ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి హక్కుల సాధనలో ముందుండేది ఎర్రజెండా పార్టీయే నని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు. సిపిఐ 100 సంవత్సరాలు ఆవిర్భవించి పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ జోడేఘాట్ నుంచి ఖమ్మం వరకు బస్ జాతను నిర్వహించడం జరుగుతుందన్నారు . తాండూర్ మండలం కు చేరుకున్న బస్సు జాతకు మండలంలోని నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు .ఈ బస్సు యాత్రలో సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి గారు,రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్ ,కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ల్,డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ గారు,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ జిల్లా నాయకులు. సిపిఐ సీనియర్ నాయకులు మంచిర్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి లక్ష్మన్ తాండూర్ మండల నాయకులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ -డగ్స్‌కు దూరంగా ఉండాలి




**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా అన్నారు. ఆది లాబాద్ రిమ్స్ ఆడి టోరి యం లో శుక్రవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సు లో ర్యాగింగ్, డ్రగ్స్, మత్తు ప దార్థాల ప్రమాదాలపై అధికారు లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని జి ల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్ రావు జ్యోతి ప్రజ్వల నతో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, ర్యాగింగ్, డ్రగ్స్ వంటి దురలవాట్లు యువ జీవి తాన్ని అంధకారంలోకి తీసు కె ళ్తాయని అన్నారు. చట్టపరంగా ఇవి తీవ్రమైన నేరాలు, కఠిన శిక్షలు ఉంటాయి అని హెచ్చ రించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టా లను వివరించి, విద్యార్థులు నే రాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచి అలవా ట్లు, మంచి స్నేహాలు, మంచి లక్ష్యాలు మాత్రమే ఉజ్వల భవిష్యత్తుకి దారి తీస్తాయ న్నారు. దురలవాట్లకు దూరం గా ఉంటేనే జీవితంలో ఎదగ వచ్చన్నారు. అపరిచితుల ప ట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద అంశాలు కన్పించిన వెంటనే పోలీసుల కు తెలియజేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సి.ఎం. రాజ్య లక్ష్మి, రిమ్స్ సంచాలకులు డా. జైసింగ్ రాథోడ్, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు ఎన్నాల నా గేశ్, రిమ్స్ బోధన%-% భోదనేత ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొ న్నారు.

# పెన్షనర్ల కోసం ప్రత్యేక క్యాంప్ – జీఎం రాధాకృష్ణ..



**మందమర్రి, నవంబర్ 15(ప్రజాజ్యోతి):** మందమర్రి పెన్షనర్ల కోసం ఏరియాలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేషన్ కోసం 17,18 తేదీలలో రెండు రోజుల పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్ లో గోదావరిఖని నుండి సి.ఏం.పి.ఎఫ్ కార్యాలయం అధికారులు వస్తున్నట్లు తెలిపారు. జీవన్ ప్రమాణ్ పునరుద్ధరణ పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. పెన్షనర్లు పి.పి.ఓ కాపీ, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పాన్ కార్డ్, ఆధార్ నెంబర్ కు లింక్ చేసిన ఫోన్ నెంబర్ తీసుకొని కేంద్రానికి రావాలని అన్నారు.ం

# వృద్ధులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

**✦ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ,15,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** వృద్ధులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025ను పురస్కరించుకొని వారోత్సవాల సందర్భంగా మూడవరోజు శనివారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుంచి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, అధికారులు, వృద్ధులతో కలిసి వాకథాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వృద్ధులు తమ జీవితంలో ఎదురైన సవాళ్లను అధిగమించి ఎంతో అనుభవంతో తమ పిల్లలకు భవిష్యత్తు మార్గదర్శకాలను సూచిస్తారని తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, వయో వృద్ధులు హక్కులు, చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, వృద్ధులు తమ యవ్వనంలో చేసిన అభివృద్ధి ఫలాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ నెల 21వ తేదీన పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో వయోవృద్ధులకు వారి హక్కులు, చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వయోవృద్ధులకు పోలీస్ శాఖ నుంచి చట్టం ప్రకారం సంక్షేమ శాఖ పరిధిలో సహాయం చేసేందుకు ముందుంటామన్నారు . తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు, ఉద్యోగాలు ఇప్పించి తర్వాత వారి నిరాదరణతో పోషణ కష్టంగా మారే పరిస్థితులు వస్తున్నాయని, వయోవృద్ధుల చట్టం ప్రకారం పోషణ తమ హక్కు అని తెలుసుకునే విధంగా వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ వాకథాన్ కార్యక్రమం వివిధ పాఠశాలల, కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, ఔత్సాహికులు , రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ అధ్యక్షులు. ఎన్ వెంకటేశ్వర్ రావ్ ప్రధాన కార్యదర్శి. ఈ .మహేందర్ రాజు , గౌరవ సలహాదారు రాళ్ళబండి రాజన్న, కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, ప్రభాకర్, రవీంద్రరావు ఆ రాజిరెడ్డి, దేవిదాస్ , పోచయ్య, రాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి , జగ్గారావు ,బాపురావు, భాస్కరరావు ,రాజయ్య, మల్లేశం, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, రాజయ్య , లింగమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు, వృద్ధులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సిర్పూర్(టి) మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రత్యేక లోకాదాలత్

**రూ.3,19,300జరిమానా వసూలు247 కేసుల లోక్ అదాలత్ చైర్మన్-కం జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లం**



**సిర్పూర్ (టి) నవంబర్ 16, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ ఈ లోక్ అదాలత్ ముఖ్య కార్యక్రమం లోక్ అదాలత్ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లం అధ్యక్షతన నిర్వ హించారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కాంప్రమైజ్ కేటగిరీలో ఐపీసీ,ఓఎస్ డిక్లరేషన్ ఇంజక్షన్ డివిసి కేసులు కలిపి మొత్తం 21 కేసులు రాజీమార్గమే రాజ మార్గం ద్వారా పరిష్కరించ బడ్డాయని అన్నారు. అదేవిధంగా అడ్మిన్ విభాగంలో 74 సీసీ, 152 ఎస్టిసి కేసులు నమోదు కాగా 226 కేసులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మరియు జరిమాన రూపంలో సీసీ కేసుల నుండి 2,37,350, ఎస్ టి సి కేసుల నుండి రూపాలు 81,950 వసూలు కాగా మొత్తం3,19,300 ఆదాయం వచ్చిందని తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో మొత్తం 247 కేసులు పరిష్కరించడం జరి గిందని కోర్టు అధికారులు పేర్కొ న్నారు.ప్రజలు తక్కువ వ్యవధిలో సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్ లు ఉపయోగప డతాయని తెలిపారు.ఈ కార్య క్రమంలో న్యాయవాదులు కిషోర్ కుమార్,సతీష్ కుమార్,కళ్యాణ్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# మతరాజకీయాలు ఈ దేశానికి ప్రమాదకరం



**మంచిర్యాల ,15,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మతరాజకీయాలు ఈ దేశానికి ప్రమాదకరమని సిపిఐ పార్టీ జాతీయ నాయకులు చాడా వెంకట రెడ్డి విమర్శించారు . మంచిర్యాలకు చేరుకున్న సిపిఐ బస్సు జాతను ఇక్కడి నాయకులు కార్యకర్తలు శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. సిపిఐ ప్రచార జాత మంచిర్యాల కు వచ్చిన సందర్భంగా శనివారం రాత్రి మంచిర్యాల ఐ.బి లో సి.పి.ఐ శత జయంతి వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు చాడా వెంకట రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ , భారతదేశ గడ్డపై సి పి ఐ కి వందేళ్ళ శత జయంతి ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26 న చలో ఖమ్మం ను విజయవంతం చేయాలని , మంచిర్యాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మతరాజకీయలు ఈ దేశానికి ప్రమాదమని విమర్శించారు. మతం పేరుతో ఈ దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నాయి అని విమర్శించారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆశీర్వదించి న తరువాతనే మొట్టమొదటిగా సిపిఐ డిమాండ్ చేసిందని. ఆ దిశగా పోరాడిన చరిత్ర సిపిఐడి అని. భారతదేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు. ఉద్యమాలు నిర్మించి నటువంటి పార్టీ సిపిఐ అని. స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం. భూ సంస్కరణలు అమలు కోసం. పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి రజాకారులను తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీని దున్నేవానికి భూమి నినాదంతో దొరల గడియలను బద్దలు కొట్టి. పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం. వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని డిసెంబర్ 26న. ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు. సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఎందుకోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సిపిఐ 100 వందేళ్ళ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ , పల్లె నరసింహ,మరుపాక అనిల్, ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ,జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,మేకల దాసు , కలిందర్ అలీ ఖాన్,లింగం రవి లు పాల్గొన్నారు.



# డీసీఎంఎస్ సెంటర్లో భారీ దోపిడీ..

**చెన్నూరు నవంబర్ 15( ప్రజాజ్యోతి):** అధిక తూకం వేసి అన్నదాతలను నిలువునా దోచేసుకున్న హస్తం నేత అక్రమాల గుట్టు మండలంలోని దుగ్నేపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అన్నదాతలు అమ్ముకునేందుకు ఏర్పాటుచేసిన సహకార సంఘ కొనుగోలు కేంద్రంలో మిల్లర్ల పేరిట తరుగు రూపంలో అధిక తూకం వేస్తూ సెంటర్ నిర్వాహకుడు ఓ వ్యవసాయ విస్తరణ అధికారి సహకారంతో అన్నదాతల కడుపు కొట్టి వారి నుండి దోచుకున్న లక్షలాది రూపాయల విలువ చేసే ధాన్యం బస్తాలను సెంటర్ నిర్వాహకుడి కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట నమోదు చేయించి సొమ్ము చేసుకున్నట్లుగా పలు ఆధారాలు దుగ్నేపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకున్న వివరాల్లో బయటపడ్డాయి. బినామీల పేరిట డీసీఎంఎస్ సెంటర్లో భారీ అవకతవకలు జరిగాయని, ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు, భూములు లేని వ్యక్తులు సెంటర్లో ధాన్యాన్ని అమ్మినట్లుగా తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి, తూకం రూపంలో అన్నదాతల నుండి దోచుకున్న ధాన్యాన్ని బినామీల పేరిట మార్చి సెంటర్ నిర్వాహకుడు భారీ అక్రమానికి తెరలేపాడనే విషయం తెలిసుకున్న గ్రామస్తులు అన్నదాతల పట్ల సెంటర్ నిర్వాకుడు చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొద్ది రోజుల క్రితం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, గుట్టుచప్పుడు కాకుండా విచారణ నిర్వహించిన అధికారులు సెంటర్ నిర్వాహకుడిని తొలగించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా సమాచారం.

**మరోమారు సెంటరు దక్కించుకునే ప్రయత్నం**

అన్నదాతలకు ఎగనామాలు పెట్టి భారీ దోపిడీకి తెరలేపిన సెంటర్ నిర్వాహకుడు మరో మారు డీసీఎంఎస్ సెంటర్ ను దక్కించుకునేందుకు గానూ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మంత్రి అండదండలు తనకున్నాయని పలువురు అధికారులను మభ్య పెట్టడమే కాకుండా శనివారం రోజున మంత్రిని చాటుగా కలిసి మరో మారు తనకే అవకాశం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అయితే ఈ విషయం బయటకు పొక్కడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత సంవత్సరం సెంటర్ నిర్వాహకుడు అన్నదాతల పట్ల చేసిన మోసంపై అధికారులు నేటికీ చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయని, తరుగు పేరిట దోచుకుని సొమ్ము చేసుకున్న సెంటర్ నిర్వాహకుడి పై కఠిన చర్యలు తీసుకొని, సెంటర్ను అర్హుడైన మరో వ్యక్తికి కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.